
## రాజన్న ఆలయంలో
# సోమవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం



16లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 12, నవంబర్ 2023 8 పేజీలు


## కేసిఆర్ తీసుకున్న
# లక్ష కోట్లు కక్కిస్తాం



2లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : సిఎం కేసిఆర్ దోచుకున్న లక్ష కోట్లు అవినీతికి నిదర్శనం మేడిగడ్డనేనని అబద్దాలతో 10 సంవత్సరాలు కాలం గడిపారని, ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మోసపోరని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కాంగ్రెస్ బహిరంగ సభ శనివారం నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో స్వామి వారి దయ, ఈ ప్రాంత వాసుల అభిమానంతో లక్ష్మణ్ కుమార్ గెలిస్తే ఈవియంలను మార్చి ఈశ్వర్ ఎమ్మెల్యే అయ్యాడని అన్నారు.

కేసిఆర్ అవినీతికి నిదర్శనం మేడిగడ్డ


డబుల్ బెడ్‌రూం, మూడు ఎకరాల భూమి, రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన ఏమీ లేవు

తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న సిఎం కేసిఆర్

ఇక తెలంగాణ ప్రజలు మోసపోరు

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

## రామగుండంను బొందలగడ్డగా మార్చిన
# ముఖ్యమంత్రి కేసిఆర్



2లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండంకు బొగ్గు బాయిలు రాలేదు.. ఒసిపిలతో గుట్టలు పెరుగుతున్నాయి. అండర్ గ్రౌండ్ బొగ్గు బాయిలు రాలేదు.. కొత్త బొగ్గు బాయిలు మొదలు పెట్టలేదు. రిటైర్డు కార్మికుల పెన్షన్ పెరగలేదు... ఇస్తారన్న 200 గజాల భూమి ఇవ్వలేదు.. కార్మికులకు స్వంత ఇంటి కల నెరవేరలేదు... ఆదాయ పన్ను పోలేదు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల మాఫియా పెరిగింది. నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగినాయి... సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక మార్గం అని గోదావరిఖనిలో శనివారం జరిగిన విజయ భేరి సభలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రజలు, కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.

- తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది నల్ల సూర్యులే
- జంగ్ సైరన్ ఊది ఢిల్లీ పెద్దల గద్దెలు కదిలిస్తేనే రాష్ట్రం వచ్చింది
- సింగరేణిలో ఎన్నికలంటే హైకోర్టు నుంచి వాయిదా వేయిస్తున్న మొనగాడు
- గద్దెనెక్కిన కెసిఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది
- ఖని సభలో సిఎం కేసిఆర్‌పై నిప్పులు చెలరేపిన రేవంత్ రెడ్డి

## అభ్యర్థులు తమ ప్రచార సామాగ్రికి
# అనుమతులు తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎన్నికల వ్యయ పరిశీలకులు షీల్ ఆశీష్



2లో...

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులు విధిగా తమ ప్రచార సామాగ్రికి సంబంధించిన అంశాలపై ఎన్నికల కమీషన్, నిబంధనల మేరకు అనుమతి తప్పనిసరి అని, లేనట్లయితే చర్యలు తప్పవని ఎన్నికల పరిశీలకులు షీల్ ఆశీష్ అన్నారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

## గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే
# పిడి యాక్ట్

18 కిలోల గంజాయి ప్యాకేట్లు... రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్



16లో...

# రామగుండంను బొందలగడ్డగా మార్చిన ముఖ్యమంత్రి కేసిఆర్





మొదటి పేజి తురువాయి..

అయితే రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు కెసిఆర్ ప్రభుత్వంపై బాంబులు పేలాయి. దాదాపు 40 నిమిషాల పాటు జరిగిన రేవంత్ రెడ్డి ఉపన్యాసంను ప్రజలు, కార్మిక వర్గం అత్యంత ఆసక్తిగా ఉత్సాహంగా విన్నారు. రేవంత్ రెడ్డి సిఎం కెసిఆర్‌పై అవినీతి ఆరోపణలు చేసినప్పుడు కెసిఆర్‌ను గద్దె దించేందుకు ప్రజలు ఆలోచించాలని గట్టిగా చెప్పినప్పుడు ప్రజలు, యువకులు కూడా ఆనందంగా కేకలు వేశారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ టార్గెట్‌గా ఆర్‌ఎఫ్‌సిఎల్ అవినీతి బాణాలు... రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలంగాణ సిఎం కెసిఆర్‌పై ఏ స్థాయిలో అవినీతి ఆరోపణలు విసిరారో రామగుండం ఎమ్మెల్యే చందర్‌పై కూడా అదే స్థాయిలో ఆరోపణల వర్షం కురిపించారు. గత ఎన్నికల సమయంలో కోరుకంటి చందర్ ఇంట్లో కుటుంబ సభ్యురాలు మృతి చెందడం వలన సానుభూతితో ఆయనకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రజలకు మేలు చేయకుండా ప్రజా వ్యతిరేకంగా అవినీతి, అక్రమాల పాలన కొనసాగించారని రేవంత్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. సానుభూతితో గెలిచిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆర్‌ఎఫ్‌సిఎల్ కర్మాగారంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగుల నుంచి తన బంధువులు, స్నేహితులు, సన్నిహితుల ద్వారా వందల మంది నుంచి కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. ఉన్నది పోయి నిరాశతో యువకులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఆ పాపం ఊరికే పోతుందా అని ఆయన అన్నారు. అలాగే రామగుండంలో అనేక అక్రమ దందాలు, ఇసుక, బూడిద లాంటి దందాలతోపాటు భూ దందాలు మున్సిపల్ కార్యాలయంలో అవినీతి అనేక ఆరోపణలు చేశారు. రాష్ట్ర స్థాయి రాజకీయ నాయకులు రామగుండం ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేయడం ఇక్కడ చర్చనీయాంశంగా తయారైంది. ఇంకా ఈ సభలో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి నాయకులు హర్కార వేణుగోపాల్ రావు, రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, బి.జనక్ ప్రసాద్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పెద్దెల్లి తేజశ్విని ప్రకాష్, పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్, టి.యుగేంధర్, గంట సత్యనారాయణ రెడ్డి, గట్ల రమేష్, సనా ఫక్రుద్దీన్ తదితరులున్నారు.

# కేసిఆర్ తీసుకున్న లక్ష కోట్లు కక్కిస్తాం

మొదటి పేజి తురువాయి..






అక్రమంగా గెలిచిన ఈశ్వర్ సంక్షేమ శాఖమంత్రి అయినా ఈ ప్రాంత పేదలకు డబుల్‌బెడ్ రూంలు దళితులకు 3 ఎకరాల భూమి పంపిణీ, రైతుల రుణమాఫీ దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన జరుగలేదన్నారు. 10 ఏండ్లు కావస్తున్నా పక్కనే గోదావరి పారుతున్నప్పటికీ తాగు, సాగునీటి గోస తీరలేదని ఆనాడు కాంగ్రెస్ హాయంలో ప్రాణహిత, చేవెళ్ల ద్వారా 38 వేల 500 కోట్లతో 14 లక్షల ఎకరాలకు నీరందించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. కానీ ప్రాజెక్టుల రీడిజైన్‌ల పేరిట లక్ష కోట్లు బిఆర్‌ఎస్ ప్రభుత్వం దోచుకుంది. మేడిగడ్డ బల్లైందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తిన్నది కక్కిస్తామని అన్నారు. కాంగ్రెస్ హాయంలోనే ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకుందన్నారు. కాంగ్రెస్ పాలనలోనే నిధులు, ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ సౌకర్యం ఉండేదన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 9 రకాల వస్తువులు కేవలం 185 రూపాయలకే అందించామని అన్నారు. పేదలకు సక్రమంగా సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని అన్నారు. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి, మంథని ప్రాంతాల్లో గల్ఫ్ కార్మికులు ఎక్కువ ఉన్నారని వారందరి సంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 2 లక్షల ఉద్యోగాలు, మహిళలకు ప్రతినెల 2500 భృతి, 500లకు గ్యాస్ సిలిండర్, రైతు బరోసా పథకం కింద 15 వేలు, పేద వారి ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, నిరుద్యోగులకు 5 లక్షల గ్యారంటీ రుణాల కల్పన కాంగ్రెస్ ఇచ్చి తీరుతుందని అన్నారు. కెసిఆర్ ఫామ్ హౌజ్‌లో 200 ఎకరాల్లో వరి పండించి, కావేరి సీడ్స్‌కు క్వింటాళ్లు రూ.4250 చొప్పున అమ్ముకుండు. కోటి 80 లక్షలు సంపాదించాడని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతుల వడ్లను కెసిఆర్ ప్రభుత్వం క్వింటాళుకు రూ.2 వేల చొప్పున కూడా కొనడం లేదని, కెసిఆర్ ఇదేనా రైతులపై నీకున్న ప్రేమ ఇదేనా నువ్వువ చెప్పే రైతు ప్రభుత్వం అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ అవినీతికి మేడిగడ్డ బల్లైందని, సాగునీటి ప్రాజెక్టులో జరిగిన ప్రతి అవినీతికి కెసిఆర్ కుటుంబానికే బాద్యత అన్నారు. కెసిఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయింది. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా..? అదేమైన పేక మేడనా..? ఇసుకపై బ్యారేజి కడితే అది కుంగిపోయింది. మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు అన్నారు. అక్కరకు రాదు అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను బలపర్చాలని నియోజకవర్గ ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు తమ ప్రచార సామాగ్రి అనుమతులు తప్పనిసరి

మొదటి పేజి తురువాయి..

జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషతో పాటుగా అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు షిల్ ఆశిష్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని అన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనలను ప్రతి ఒక్కరికి తుచా తప్పకుండా పాటించాలని, వాటి అమలు కోసం ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు ఎంసిసి, ఎంసిఎంసి కమిటీలు బాధ్యతతో పనిచేయాలన్నారు. ప్రచార సామాగ్రికి విధిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వెంటనే అనుమతి లేని వాటికి సంబంధించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పార్టీల అభ్యర్థులు తమ తమ ప్రచార కరపత్రాలపై ప్రింటర్ పేరు, ప్రచురణకర్త పేరు, సంఖ్య లాంటి వివరాలు లేని వాటిని సైతం గుర్తించడం జరిగిందని, ఆయా కరపత్రాలకు ఎంసిఎంసి అనుమతి లేకుండా కూడా కొన్నింటికి లేదన్నారు. వెంటనే సంబంధిత



అభ్యర్థులపై లేదా ప్రింటర్‌లపై గానీ చర్యలు తీసుకోవాలని ఎంసిఎంసి కఠినంగా వ్యవహరించక తప్పదని అన్నారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి ఆడియో, వీడియో విజువల్స్‌ను స్క్రిప్ట్‌తో సహా క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి ఇవ్వాలన్నారు. అన్ని రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. మంచి వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయన్న ఆశాభావాన్ని ఎన్నికల పరిశీలకులు షిల్ ఆశీష్ వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంసిఎంసి సెక్రటరీ ఎన్.భీమ్ కుమార్, ఎంసిసి నోడల్ అధికారి సుధీర్, జిల్లా గ్రీవెన్స్ నోడల్ అధికారి శ్రీనివాస్‌రావు, జిల్లా కంట్రోల్ రూం ఇంచార్జీ రఘువరన్, జిల్లా ట్రెజరీ అధికారిణి సోఫియా, ఎంసిఎంసి సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రవీంధర్, ఎస్.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రమోహన్ నటన చిరస్మరణీయం



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ప్రముఖ విలక్షణ నటుడు, హీరో చంద్రమోహన్ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటని, అతని నటన చిరస్మరణీయం అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు అన్నారు. కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ జగిత్యాల ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు చిత్ర నటుడు చంద్రమోహన్ మృతికి సంతాప సూచకంగా నిర్వహించిన సమావేశంలో గుండేటి రాజు మాట్లాడుతూ దాదాపు 1500 చిత్రాలలో నటించి, ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు, పురస్కారాలు పొందిన నటుడు చంద్రమోహన్ అని అన్నారు. అతని మృతికి జగిత్యాల కళా సంస్థల ప్రతినిధులు చిత్రపటానికి పూల మాలలు వేసి రెండు నిమిషాలు మౌనం వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూసారపు శ్రీనివాస్‌గౌడ్, ఎలుగందుల రవి, బోనగిరి దేవయ్య, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, ఓదెల గంగాధర్, అభి, బందారి వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్యామ్ సుందర్, మాడిశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీరాములుగౌడ్, బద్రి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు.

### తిమ్మాపూర్ఎక్సైజ్ .సీఐ ఇంద్రప్రసాద్

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**

ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ హెచ్చరించారు.మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని గుండ్లపల్లి గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేయగా అక్రమంగా మద్యం తరలిస్తున్న మద్ది శివకుమార్ ద్విచక్రవాహనంను తనిఖీ చేయగా 26 మద్యం బాటిళ్ళ తో పాటుగా ద్విచక్రవాహనాన్ని స్వాదీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీ.ఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. తనతో ఎస్సైలు శ్రీకాంత్, సరిత, సిబ్బంది రజిత, కొండల్‌రెడ్డి సురేష్, నరేష్, రాజేశం పాల్గొన్నారు.



## హామీలను నెరవేర్చడంలో బిఆర్ఎస్ విఫలం

### ధర్మపురి నియోజకవర్గంలో ఎంతమందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించారు...?

### తలాపున గోదావరి ఉన్నప్పటికీ మంచినీటి కోసం సమస్యలే

### తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

**ధర్మపురి,ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం బహిరంగ సభను ఏర్పాటు చేశారు.బహిరంగ సభకు హాజరైన రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో ధర్మపురిలో రోడ్లు వెడల్పు చేసి పేదల ఇండ్లను కూల్చి వేశారని,పుష్కరాల సమయంలో దేవస్థానానికి సంబంధించిన నిధులను కాంట్రాక్టర్ల సంస్థలకు చెల్లించాలని,ధర్మపురి గోదావరి వరదలతో గోదావరి తీరప్రాంత ప్రజలు తరచుగా ఇబ్బందులు పడుతున్నారని,వరద నీరు అడ్డుకట్టకోసం కరకట్ట ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు.గత కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడం జరిగిందని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గంలో ఎంతమందికి డబుల్‌బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇచ్చారో మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పాలని డిమాండ్ చేశారు.ధర్మపురి తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ ప్రతి ఏటా మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.ధర్మపురిలో బస్సు డిపో ఏర్పాటు చేయలేదని,అలాగే రెవెన్యూ,డివిజన్ ఏర్పాటు కోసం ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు.ధర్మపురి నియోజకవర్గం నుండి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బరిలో ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ధర్మపురి, మంథని, కోరుట్ల నియోజకవర్గాల కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,దుదిల్ల శ్రీధర్‌బాబు,జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ నేత గడ్డం వివేక్,పార్లమెంట్ అబ్జర్వర్ మోహ జోషి ధర్మపురి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





### గుర్తు తెలియని వాహనం

## ఢీకొట్టడంతో వృద్ధుడు మృతి

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చిలుముల చిన్న గంగారాం (54) తన బైక్‌పై వస్తుండగా ఈనెల 7న గుర్తు తెలియని వాహనం గ్రామ శివారులో ఢీకొట్టగా తలకు బలమైన గాయాలు కాగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడని అతని భార్య శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు గొల్లపల్లి ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.



## సాకేతపురి ఆంజనేయస్వామిని దర్శించుకున్న తోట శివశంకర్‌రావు గురుస్వామి

**సారపాక ప్రభాతవార్త:**

సాకేతపురి ఆంజనేయస్వామిని బ్రహ్మశ్రీ తోట శివశంకర్‌రావు గురుస్వామి దర్శించుకున్నారు. శనివారం సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ చాలీసా మండల పారాయణ సందర్భంగా మొదటి రోజు స్వామి సన్నిధిలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం వెంకటేశ్వరరావు నిర్వహించారు. బ్రహ్మశ్రీ తోట శివ శంకర్‌రావు గురుస్వామి వీరు గత నాలుగు, ఐదు దశాబ్దాలుగా ఎన్నో చోట్ల కేరళ సాంప్రదాయ తాంత్రిక పూజ విధానంలో అయ్యప్ప స్వామి పడిపూజ చేస్తూ, తన ఆటపాటల నృత్యంతో సమాజాన్ని, అయ్యప్పలను, ఊరురా చైతన్య పరుస్తూ, సమాజంలో గల మూడవిశ్వాసాలను ప్రజలకు తెలియజేస్తూ వారిని అజ్ఞానం నుండి విజ్ఞానమునకు దారి చూపిస్తూ హిందూ సమాజమునకు, అయ్యప్పలకు మార్గదర్శనం చేస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నారు. అటువంటి వారు శనివారం భద్రాచల శ్రీరామున్ని దర్శించుకుని, మార్గం మధ్యంలో గల సాకేతపురి ఆంజనేయ స్వామిని ఆలయమును దర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి సుబ్రహ్మణ్యం, సూర్యకుమారి, నాగమణి, రవితేజ, నాగ అనూష, లక్ష్మీ, హనుమాన్ చాలీసా భక్త బృందం, సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్..

**వీణవంక, ప్రభాత వార్త:**

కౌశిక్ రెడ్డి ఆగడాలు చూసి వేగలేక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ జడ్‌పిటిసి దాసర ప్రభాకర్, వీణవంక మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రోజు రోజుకు కౌశిక్ రెడ్డి ఆగడాలు పెరిగిపోయాయని, ఇందుకోసం పార్టీలో ఇమడలేకనే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో వీణవంక మండల కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ హామీద్, ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి ఉన్నారు.

## ఈనెల 18న జగిత్యాలలో ఉద్యమకారుల సదస్సు

### ముఖ్య అతిథిగా ప్రొ.కోదండరాం రాక



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పదేళ్ల తెలంగాణ పాలన,అమరుల ఆశయాలపై జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 18 శనివారం తెలంగాణ ఉద్యమకారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఉద్యమాల జెఎసి నాయకులు,తెలంగాణ జన సమితి జిల్లా శాఖ అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమాల రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ.కోదండరాంతో పాటు పలువురు వక్తలు హాజరు కానున్నట్లు ఆయన సూచించారు.ఈ సదస్సులో అందరు పాల్గొని విజయవంతం చేయాలని చుక్క గంగారెడ్డి పిలుపునిచ్చారు.

## మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రేగుల బాబు (35) అనే యువకుడు ఫిట్స్‌తో శుక్రవారం కువైట్ ఆసుపత్రిలో మృతి చెందగా, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకు వచ్చేందుకు జిడబ్ల్యూఎసి (గల్ ఫ సంక్షేమ సంఘం) ఏర్పాట్లు చేస్తుంది. బాబు ఉపాధి నిమిత్తం సంవత్సరం క్రితం కువైట్‌కు వెళ్లి అక్కడ ఓ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. కంపెనీలో పనులు ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చి పడుకున్న సమయంలో ఫిట్స్ రావడంతో స్నేహితులు ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. జిడబ్ల్యూఎసి కువైట్ అధ్యక్షులు మగిడే ఆనంద్, ప్రధాన కార్యదర్శి కటకం రవి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. మూడు రోజుల్లో మృతదేహాన్ని స్వగ్రామానికి పంపిస్తామని జిడబ్ల్యూఎసి వారు తెలిపారు.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా సతీష్ నియామకం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

పాలకుర్తి మండలం శాలపల్లికి చెందిన అరుకాల సతీష్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సిర్ పాలకుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

కన్నాల, శాలపల్లి, బసంతనగర్ గ్రామాల్లో సతీష్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య సూచనల మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీష్‌ను నియమించారు. సతీష్ నియామకం పట్ల యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ముందస్తు దీపావళి వేడుకలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లిలోని స్థానిక ట్రినిటి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో దీపావళి ప్రాశస్త్యాన్ని తెలిపే విధంగా వేదికను అలంకరించి, నరకాసుర వధ ట్టాన్ని ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అందరూ పర్యావరణ హిత బాణ సంచాను మాత్రమే కాల్చి వాతావరణ కాలుష్యం ఏర్పడకుండా నివారించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తదితరులటున్నారు.

# డాక్టర్ కవ్వంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని నిజాయితీ గూడెం గ్రామసర్పంచ్ బోళ్ల మరళీధర్, గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీలో డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్, గ్రామయువకులకు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్నారు. కాంగ్రెస్ పథకాలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు. పల్లెల్లో రోజురోజుకు కాంగ్రెస్ ఆధరణ పెరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రవీంద్రచారీ, చలిగంటి సంపత్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, పితంబర్‌రావు, గసిగంటి సంపత్, ఆరెల్లి సాయి, మల్లికార్జున్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పివి హుజురాబాద్ జిల్లా సాధనలో..
## వావిలాలలో జెఏసి కరపత్రాల ఆవిష్కరణ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని 13మండలాలను కలిపి పివి నర్సింహారావు పేరున జిల్లా ఏర్పాటు చేయాలంటూ పివి జిల్లా సాధన కమిటీ, జెఏసి ఆధ్వర్యంలో శనివారం రాత్రి వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఆవరణలో జెఏసి ప్రత్యేక సమావేశం నిర్వహించి, కరపత్రాలను ఆవిష్కరించారు. వావిలాల మేజర్ గ్రామపంచాయితీని అనుకుని ఉన్న మరిన్ని గ్రామాలను అనుకుని, కొత్త మండాలలను ఏర్పాటు చేయాలని జమ్మికుంట పట్టణానికి 20కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉండడం, ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడంలేదని జెఏసి నేతలు అభిప్రాయపడ్డారు. వావిలాల ఖాదీ గ్రామోద్యోగ్ సంస్థకు పివి నర్సింహారావు అధ్యక్షునిగా ఉండి, వావిలాల ఖాదీ పరిశ్రమను భారతదేశానికి పరిచయం చేసారని, అనాటి నుండి వావిలాల ఖాదీ సంస్థలో వందలాది చేనేత కుటుంబాలు ఆ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని, ఆయన పేరును నేటికి సజీవంగా ప్రజల్లో ప్రతిష్ఠించారని జెఏసి నేతలు కొనియాడారు. హుజురాబాద్ ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే పివి నర్సింహారావు పేరున హుజురాబాద్ జిల్లాను రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పివి మీద ఉన్న గౌరవంతో.. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మీద ఉన్న ప్రేమతో ఈనెల 17న హుజురాబాద్‌కు వస్తున్న తరుణంలో సిఎం కేసిఆర్ నోట పివి జిల్లా ఏర్పాటు మాట.. ప్రకటించాలని జెఏసి నేతలు తీర్మాణం చేసారు. ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ ఎంపిటిసి, మాజీ ఎంపిటిసిలు, రాజకీయ పార్టీల నాయకులు, జెఏసి సాదన కమిటీ కన్వీనర్ బీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట్రాజం, జెఏసి నేత పల్కాల ఈశ్వర్‌రెడ్డి, రత్నం, రాం రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, మర్రి మల్లేషం, రాజన్న, మహేంద్ర చారి, బొట్టుపల్లి సంపత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయం నిర్మాణానికి విరాళం అందించిన దాతకు సన్మానం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** సిరిసిల్ల పట్టణానికి చెందిన రాపల్లి లాస్య – శేషగిరి దంపతులు ఆబాది జమ్మికుంటలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి, ఆలయ నిర్మాణ సమయంలో కొంత నిధిని విరాళంగా అందించారు. వారు శనివారం శ్రీ లక్ష్మి చెన్నకేశవ ఆలయానికి ప్రత్యేకంగా దర్శనానికి రావడంతో లాస్య – శేషగిరి దంపతులకు ఆలయ అర్చకులు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు డింగిరి ప్రవీణాచార్యులు, విజయ్ శర్మలతో పాటు కమిటి సభ్యులు ఆకుల మహేందర్, మాగంటి భాస్కర్, ముదాం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ స్వచ్ఛ దీపావళి వేడుకలు

**- గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దీపావళి పండు విలువలు నింపేదని,కటాక్షములు సిద్ధించే వంటి పండుగని పాఠశాల నిర్వాహకులు స్థానిక ఆల్ఫోర్స్ వీధిలో ఆల్ఫోర్స్ టెక్నో స్కూల్లో సంప్రదాయ బద్ధంగా పండుగ వాతావరణం వెల్లి విరిసెల ఏర్పాటు చేసినటువంటి స్వచ్ఛ దీపావళి పేరుతో నిర్వహించినటువంటి ముందస్తు దీపావళి పేరుతో నిర్వహించినటువంటి ముందస్తు దీపావళి వేడుకలుకు వారు హాజరై వేదమంత్రోచ్చరణం మద్య జ్యోతి ప్రజ్వలన చేసి దీపావళి పండుగను ప్రతికైన మహాలక్ష్మి అమ్మవారి విగ్రహానికి పూజ కైంకర్యాలు ఘనంగా నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని గోదావరినదిలో భక్తుల పవిత్ర స్నానాలు



**మంథని - ప్రభాతవార్త:** దీపావళీ పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని శివారులోని గోదావరినదిలో భక్తులు పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించారు. శనివారం తెల్లవారుజామునుండే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్నానాలు ఆచరించారు. దీపావళి సందర్భంగా గ్రామాల్లో కేదారేశ్వరస్వామి నోములు ఉంటాయి ఈ నోములు ఉన్నవారు తప్పనిసరిగా గోదావరిస్నానాలు ఆచరించి గోదావరి ఇసుకను తీసుకెలుతారు. దీనిలో భాగంగా మంథని మండలం నుండే కాకుండా ముత్తారం, కమాన్‌పూర్,రామగిరి మండలాలనుండి వందలాది మంది భక్తులుతరలివచ్చారు. కాగా వాహనాలతో గోదావరిరోడ్డు రదీ ్దగా మారటంతో పోలీసులు ట్రాఫిక్‌ను ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

## కేంద్ర సాయుధ బలగాలతో భారీ కవాతు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి, బొల్లారం, హన్మాజీపేట్, మల్లారం, మర్రిపల్లి, నాగయ్యపల్లి పోలింగ్ కేంద్రాలు గల గ్రామాలలో ప్రధాన రహదారుల గుండా కేంద్ర సాయుధ బలగాలతో వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో శనివారం కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రతీ ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగటానికి సహకరించాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి, ఎఎస్ఐ లక్ష్మతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక ప్రీమియం రూ.399తో లేదా రూ.396తో రూ.10లక్షల బీమా



**గోదావరిఖని, ప్రభాతవార్త:** వార్షిక ప్రీమియం రూ.399తో లేదా రూ.396తో రూ.10లక్షల బీమా లభిస్తుందని గోదావరిఖని సబ్ డివిజన్ పోస్ట్స్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కరోనా నేపథ్యంలో ప్రజల్లో హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన బాగా పెరిగిందని, అనారోగ్యం బారీన పడితే ఆరోగ్య భీమా ఆసుపత్రి ఖర్చులను చెల్లిస్తుందని, కానీ ప్రమాదం జరిగినప్పుడు అర్జన శక్తిపై తాత్కలికంగా ప్రభావం పడుతుందని, కొన్ని సార్లు పాక్షిక లేదా శాశ్వత వైకల్యం ఏర్పడవచ్చుని, దీని వల్ల దీర్ఘ కాలిక ఆర్థిక సమస్యలు తప్పవని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు వ్యక్తి గత బీమా అండగా ఉంటుందని, అందుకోసం తపాలా శాఖ ప్రమాద బీమాను గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసీ పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించిందని, ఏడాదికి 399 లేదా రూ.396 చెల్లిస్తే రూ.పది లక్షల వరకు బీమా వర్తిస్తుందని, పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా దీన్ని చెల్లించాల్సి ఉంటుందని, తక్కువ ప్రీమియంతో అనేక ప్రయోజనాలు కల్పించారని, ఉమ్మడి జిల్లాలోని పెద్దపల్లి, హుజూరాబాద్‌లో హెడ్ పోస్టాఫీసులు, 37 సబ్ పోస్టాఫీసులు, శాఖలు 353 ఉన్నాయని తెలిపారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి వేడుకల్లో విద్యార్థులు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను పాటల రూపంలో, కథల రూపంలో కళ్ళకు కట్టిన విధంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. చెడుపైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ఆనందంగా నిర్వహించుకుంటామని, ఈ సంతోషర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించే సమయంలో, టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిట విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, ప్రోగ్రామ్ హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థినులు



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సమావేశానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహనతోపాటు శిక్షణ కల్పించి అందులో పాల్గొనేలా ఉత్సాహాన్ని నింపాలని, వసతులు కల్పించాలని, తద్వారా వారు అద్భుత విజయాలను నమోదు చేయడమే కాకుండా సమాజంలో ఉన్నతమైన స్థితిని పొందుతారని అన్నారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో కళాశాలకు చెందినటువంటి విశ్వాని, నిహారిక, వర్ష అండర్ 19 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా నేటి నుంచి మహబూబ్‌నగర్‌లో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైరని సంతోషం వ్యక్తం చేస్తూ, విజేతలందరికి పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేస్తూ రాష్ట్ర స్థాయిలోను అద్భుత విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా సైన్స్ డ్రామా పోటీలకు పారమిత పాఠశాల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం కేంద్ర సాంస్కృతిక శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ వారు నిర్వహించే జిల్లా, రాష్ట్ర, ప్రాంతీయ, జాతీయ స్థాయి సైన్స్ డ్రామా పోటీలలో పారమిత హై స్కూల్ మంకమ్మతోట విద్యార్థి బృందం వరుసగా రెండవ విద్యా సంవత్సరంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని సౌత్ ఇండియా లెవెల్ పోటీలకు అర్హత సాధించింది. మానవ పురోభివృద్ధికి శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాలు అనే అంశంలో సైన్స్‌ను నాటక రూపంలో అరగంట వ్యవధిలో వేదికపై ప్రదర్శించాలని, ఈ విద్యా సంవత్సరంలో ఈ అంశంపై పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు చిరుధాన్యాలు అద్భుతమైన ఆహారం అనే అంశంపై జిల్లా స్థాయి ప్రదర్శనలో మొదటి స్థానం పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. రాష్ట్ర స్థానాలల్లో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం కరీంనగర్ పట్టణ వాసులకు గర్వకారణమని పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు అని అన్నారు. జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి పారమిత విద్యార్థులను తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ అద్భుత ప్రదర్శనతో కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు గాను విద్యార్థులను జిల్లా విద్యాధికారి సిహెచ్.జనార్ధనరావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ ఘనత సాధించినందుకు విద్యార్థులను, గైడ్‌టీచర్, బాలస్వాతిని డాన్స్, ఆర్ట్ టీచర్స్ మధు, మోమన్, ఎస్.చిరంజీవ చారి, స్క్రిప్ట్ రైటర్ వమేష్‌ను పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఈ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకార్‌రావు, వినోదరావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, ఏస్ఓడి తిరుపతిరావు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# కరీంనగర్ వార్త

## భగవతిలో గ్రీన్ దీపావళి వేడుకలు



**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:** దీపావళి పండుగను పురస్కరించుకొని ముందస్తు దీపావళి వేడుకలను భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. వేడుకలను పాఠశాల చైర్మన్ బి.రమణారావు, కరస్పాండెంట్ బి.విజయయలక్ష్మి దీపాన్ని వెలిగించి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా పాఠశాల వేదికను దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, దీపం యొక్క ప్రత్యేకతను విద్యార్థులు, ఉపాధ్యాయులు వివరించారు. గ్రీన్ దీపావళిని ఎలాంటి కాలుష్యం లేకుండా జరుపుకొని ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని తెలియజేస్తూ, దీపావళిని టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వదులైన దుస్తులను ధరించాలని తెలియజేశారు. విద్యార్థులు తమ తమ నృత్యగానాలతో అలరింపజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బి.విజయలక్ష్మి పండుగ గురించి తన సందేశాన్ని అందిస్తూ విద్యార్థులు పండుగ జరుపుకునే ముందు మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకోవాలని, పండుగ వెనుక ఉన్న పురాణాలను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గ్రీన్ దీవాళి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో శనివారం గ్రీన్ దీవాళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా పూల తోరణాలు రంగు రంగుల ముగ్గులు, దీపాలతో అందంగా అలంకరించారు. ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి దీపాలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందువులు జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ దీపావళి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణాసంచ కాల్చి వేడుకలు జరుపుకుంటారని, దీపావళి విశిష్టతను అందరికి తెలియజేశారు. కానీ ప్రస్తుత వాతావరణ కాలుష్యం కారణంగా టపాకాయలు కాల్చడం వల్ల వచ్చే పొగతో అనేక రకాల అనారోగ్యాలు వస్తున్నాయని, అందువల్ల టాపాకాయలు కాల్చకుండ కేవలం దీపాలు వెలిగించి పర్యావరణాన్ని రక్షించే దిశగా అందరూ అడుగులు వేయాలని విద్యార్థులందరికీ వివరించారు. ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్లో దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా విద్యార్థులు క్రాకర్స్ వద్దు-పర్యావరణ ముద్దు అనే నాటిక ద్వారా పర్యావరణ పరిరక్షణ కొరకు క్రాకర్స్ వాడొద్దు అనే సందేశాన్ని ఆహుతులకు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులంతా స్కూల్ ఆవరణలో దీపాలను వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు సుమన్ రావు మాట్లాడుతూ టపాసులు కాల్చడం ద్వారా పర్యావరణంను మనం నాశనం చేసిన వాళ్లం అవుతామని కావున దీపావళి రోజు టపాసులు కాల్చకుండా ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ఈరోజు నుండి ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు నాడు ఒక్క మొక్కను నాటి దాని పర్యవేక్షణ కూడా తానే చూడాలని తెలియజేస్తూ అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్కూల్ నిర్వాహకులు కె.సుమన్‌రావు, పాఠశాల డైరెక్టర్ బి.శ్రీధర్‌రావు, బి.హరిచరణ్‌రావు, జె.మౌనిక, జె.రాజు, కె.కిషన్‌లతో పాటు విద్యార్థులు పోషకులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# నిరుపేద కుటుంబానికి అండగా ఆలయ ఫౌండేషన్

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన పొన్నం సత్తవ్వ మల్లేశం కుమార్తె రక్షిత పెండ్లి కోసం ఆలయ ఫౌండేషన్ ధర్మారం శాఖ ఆధ్వర్యంలో గౌరవ సభ్యులు ఎలగందుల అశోక్ సేటు, తాళ్లపెల్లి సురేందర్‌గౌడ్, తోడేటి మురళిగౌడ్, కొండపల్లి జితేందర్‌రావు, మామిడిశెట్టి శ్రీనివాస్, క్వింటాల్ రైస్, ఆయిల్ అందజేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం తండ్రి పొన్నం మల్లేశం కాలుకు గాయం కావడంతో కాలు తీసివేయడం వల్ల ఏ పని చేయలేని పరిస్థితి. తల్లి పొన్నం సత్తవ్వ కూలి నాలి చేసుకుంటూ భర్తను, బిడ్డలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నది. ఇలాంటి పరిస్థితికి చెందిన ఆడబిడ్డ రక్షిత పెళ్లికి కావాల్సిన ఏర్పాట్లు చేయలేని పెద్దరికాన్ని తెలుసుకొని పెద్ద మనసుతో ధర్మారం శాఖ ఆలయ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. పలువురు గ్రామస్తులు చేసిన గొప్ప సహాయాన్ని గుర్తిస్తూ ప్రత్యేకంగా సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల అశోక్ సేటు, తాళ్లపెల్లి సురేందర్‌గౌడ్, మామిడిశెట్టి శ్రీనివాస్, తోడేటి మురళిగౌడ్, బైరి చంద్రమౌళి, కాట్నపెల్లి శ్రీనివాసరెడ్డి, పురంశెట్టి ఆంజనేయులు, ఎండి సాదిక్, గుల్లకోట సర్పంచ్ పొన్నం స్వరూపతిరుపతిగౌడ్, రాపర్తి సన్నీ, దోమకొండ శ్రీనివాస్, చిలివేరి కిరణ్, సంతోష్, కొండపల్లి జితేందర్‌రావు, కమలాకర్ వాసులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో కేంద్ర బలగాల ఫ్లాగ్ మార్చ్

కోరుట్ల, ప్రభాతవార్త





శాసన సభ ఎన్నికల నేపథ్యంలో భాగంగా కేంద్ర పోలీసు బలగాల ఫ్లాగ్ మార్చ్ శనివారం నిర్వహించారు. పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ ఫోర్స్‌తో స్థానిక పోలీస్ స్టేషన్ ఫ్లాగ్‌మార్చ్‌ను ఏఆర్ అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు ప్రారంభించారు. స్థానిక పోలీసు స్టేషన్ నుండి నందీచౌక్, కార్గిల్ చౌరస్తా, బస్టాండ్, డైమండ్, రెస్టారెంట్ నుండి కార్గిల్, బస్టాండ్ నుండి యూటర్న్ టూ శ్రీవేంకటేశ్వరాలయం, వాసవీ ఆలయం వరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన సెంట్రల్ ఫోర్స్‌కు స్థానిక కేరళ, లిటిల్ జీనియస్ హైస్కూల్ల నిర్వాహకులు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ శాసన సభ ఎన్నికలకు పట్టణ, పరిసర ప్రాంతాల ఓటర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ కమాండ్ సురేష్, మెట్‌పల్లి, కోరుట్ల సీఐలు లక్ష్మీనారాయణ, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు కిరణ్‌కుమార్, కిరణ్, శ్యామ్‌రాజ్‌లతో పాటూ పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరామర్శ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి తండ్రి పెద్దవేని మల్లయ్య మృతిచెందగా వారి కుటుంబాన్ని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య శనివారం పరామర్శించారు. మల్లయ్య గత పదమూడు రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు మల్లయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, ఎఎంసీ డైరెక్టర్ అభిలాష్, అగ్గతి రాజులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతి వేడుకలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాలలో మౌలానా అబ్దుల్ ఖలామ్ ఆజాద్ యూత్ జగిత్యాల అధ్యక్షులు ముజాహిద్ అదిల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం,మైనార్టీ దినోత్సవం సందర్భంగా భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు,భారతదేశ మొట్టమొదటి విద్యా శఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ 135వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమంలో మీర్ కాజీం అలీ,నేహాల్,ఇర్ఫాన్ జాఫర్ రషీద్,ఖలీద్ ఖాన్,హాఫిజ్ జియా ఉద్దీన్ అఖిల్,కలిం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ యూత్ సభ్యులు అమేర్ హుస్సేన్ నాజిం,జహిబ్,రియాజ్,వసి,మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో గొర్రెలకు మేకలకు పిపిఆర్ టీకాలు

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలో పశువైద్య పశుసంవర్థక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి గొర్రెల మేకల పిపిఆర్ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలో శనివారం రూరల్ మండలం ధర్మారం గ్రామంలో శనివారం 9393 గొర్రెలకు 271 మేకలకు టీకాలు వేశారు.జీవాలకు సీజనల్ రోగాలు వ్యాప్తి చెందకుండా పుర్రు రోగం దొబ్బ రోగం సంబంధించిన పిపిఆర్ టీకాలు వేయించుకొని జీవాలను కాపాడుకోవాలని పెంపకం దారులకు పశువైద్యాధికారులు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్ రాజేష్,ఆఫీస్ సబార్డినేట్స్ రాజు,అనిత,వెంకటమ్మ సహాయకుడు సంజయ్ గొల్ల కురుమ యాదవ గొర్రెల మేకల పెంపకందారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన రేగుల బాబు అనే యువకుడు రెండు రోజుల క్రితం కువైట్‌లో అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని వేములవాడ నియోజక వర్గ బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోలి మోహన్ శనివారం పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించేందుకు కృషి చేస్తామన్నారు. మృతుడి పిల్లల భవిష్యత్ చదువు కోసం సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల బాధలు తీరాలంటే సామాన్యుల పార్టీ అయిన బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తనను గెలిపించాలని అన్నారు. గోలి మోహన్ వెంట నియోజక వర్గ ఉపాధ్యక్షుడు కోరుట్ల రమేష్, చందుర్తి మండలం ప్రధాన కార్యదర్శి ముదిగంపల్లి రాములు, కోశాధికారి బాబు, కార్యదర్శి అశోక్, నితిన్, చిరంజీవి, శివ శంకర్ తదితరులు ఉన్నారు.



# కోరుట్ల వార్త

## మద్యం, గుడుంబా, బెల్లం, పటికలు అక్రమ రవాణా చేస్తే చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త

మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో మద్యం, గుడుంబా, బెల్లం, పటికలు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాధ తెలిపారు. మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మెట్‌పల్లి, కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ మండలాల్లో ఇప్పటి వరకు 129కేసులు నమోదు చేసి, 25మందిని అరెస్ట్ చేశామన్నారు. 958లీటర్ల గుడుంబా, 395కిలోల బెల్లం, రెండు ద్విచక్రవాహనాలు, 183లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 67వేల 940లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు వివరించారు. పలు మండలాల్లో తహశీల్దార్ ఎదుట ఇప్పటి వరకు 29మందిని బైండోవర్ చేశామని సీఐ రాధ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్సైలు, కానిస్టేబుల్స్ ఉన్నారు.

## అవమానభారంతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఐకెపి సెంటర్ వద్ద జరిగిన చిన్న గొడవతో ఒక మహిళ చెప్పుతో కొడతానంది అనే అవమాన భారంతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో ధూళికట్ట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ కథనం ప్రకారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన పెద్ది కనకయ్య 65 అనేది వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. శుక్రవారం ఐకెపి సెంటర్ వద్ద మృతునికి పెద్ద వెంకటయ్య కు మధ్య కాంట విషయంలో గొడవ జరిగింది. అమరగుండ చంద్రయ్య అమరగుండ లక్ష్మి సంతోష్‌లు బూతులు తిట్టి మహిళా చెప్పుతో కొడతానంది అనే విషయాన్ని రాత్రంతా నిద్రపోకుండా అవమానంగా భావించి శనివారం ఉదయం బీరన్న దేవాలయం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తెలిపారు. నా భర్త చావుకు పైన వ్యక్తులే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య ఐలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

## సైనిక్ స్కూల్ డైరెక్టర్ కె.సి. గోవింద్ రావు

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ స్కూల్ డైరెక్టర్‌గా రిటైర్డు కల్నాన్ కె.సి. గోవింద్ రావు నియామకం అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులను విడుదల చేయగా అయన శనివారం పదవి బాద్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య, పెరెంట్స్ కమిటి చైర్మెన్ భూత్కురి శంకర్ ఆద్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్.లచ్చయ్య, పాఠశాల బోధన బోధేనతర సిబ్బంది పలువురు పెరెంట్స్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టులతో రాష్ట్రంలో మత్సరంగం అభివృద్ధి

## రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్ రవిందర్

*మంథని - ప్రభాతవార్త*

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్మించిన ప్రాజెక్టులతో మత్స రంగం పూర్తిస్థాయిలో అబివృద్ధి చెందినదని మత్స రంగ మౌళిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యికోట్ల నిధులు వెచ్చించిందని రాష్ట్ర ఫిషరిస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవిందర్ అన్నారు. శనివారం మంథని ప్రెస్క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మత్స రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. 2లక్షల టన్నుల ఉత్పత్తి ఉన్న చేపలు ఏకంగా 4.37లక్షల టన్నుల ఉత్పత్తికి పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు అనుబంధంగా ఉన్న రిజర్వాయర్లతో గతంలో కన్నా 3లక్షల హెక్టార్ల విస్తీర్ణం చేపలు పట్టేందుకు పెరిగిందన్నారు. ఇదే ఉపాధిగా ఉన్నవారికి బిఆర్ఎస్ ప్రభుత్వం మౌళిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టిందన్నారు. రూ.1000కోట్లతో రాష్ట్రంలోని మత్స కారులకు మోపెడ్,బోలేరో లాంటి వాహనాలు అందించిందన్నారు. వీటికోసం గత 8సంవత్స రాల నుండి రూ. 580కోట్లు ఖరు ్చచేయగా 33వేల కోట్ల విలువైన చేపల ఉత్పత్తిని సాధించుకోగలిగామన్నారు. చేపలను ఉత్పత్తిచేయటంతో పాటు ఏలాంటి రుసుము లేకుండా వాటిని మత్స కారులకే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కిందన్నారు. మత్స రంగాన్ని మరింత అభివృద్ధి చేయటానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక ప్రణాళికతో



ఉన్నారని అన్నారు. గోదావరి పరివామక ప్రాంతాన్ని ఫిషరిస్ కారిడార్‌గా ఏర్పాటు చేయటానికి కృషిచేస్తున్నామని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీ నేపథ్యంలో ఇక్కడ చేపల అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయటానికి కృషిచేస్తామన్నారు. ముదిరాజ్‌లకు ప్రతే ్యక గుర్తింపు ఇచ్చింది కెసిఆర్ ప్రభుత్వమేనని అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదనే అపవాదుతో కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని సిట్టింగ్‌లకు టికెట్లు ఇవ్వటంతో ముదిరాజ్‌లకు అవకాశం రాలేదని వారందరికి నామినేటెడ్ పదవులు వచ్చే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ చూస్తాడన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం జిల్లా అద్యక్షుడు పిల్లి శేఖర్, ముత్తారం అధ్యక్షులు నూనే కుమార్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి శివరాజ్ ముదిరాజ్, పిడుగు భూమయ్య ముదిరాజ్, రెడ్డి శేఖర్, అనవేన మల్లేష్ పాల్గొన్నారు.

# నేత్రదాన సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ క్రైం,నవంబర్ 11 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో ఐబ్యాంక్ అఫ్ ఇండియాకు అనుబంధంగా డైమండ్ నేత్ర బ్యాంక్ సమాచార కేంద్రం (ఐరెట్రివల్‌సెంటర్)ను కేంద్రం వ్యవస్థాపకులు లయన్స్‌క్లడ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్(డైమండ్)తో కలిసి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడలో నేత్రదానం చేసే వారి సౌకర్యం ఐఅసోసియేషన్ అఫ్ ఇండియాకు అనుబంధంగా నేత్ర సమాచార కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు పట్టణంలో మరణాంతరం సుమారు 45 మంది నుండి నేత్రాలను సేకరించినట్లు తెలిపారు. నేత్రదానం చేసే వారి సమాచారాన్ని కేంద్రానికి తెలియజేస్తే వెంటనే హైద్రాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు సమాచారం ఇచ్చి సాంకేతితక నిపుణులతో వచ్చి నేత్రాలను ఎలాంటి ఖర్చు లేకుండా తీసుకెళ్తారన్నారు. అదే అసుపత్రిలో ఎలాంటి ఖర్చు లేకుండా అవసరమున్న వారికి మార్పిడి చేస్తారన్నారు. నేత్రదానం చేసి చూపు ప్రసాదించాలని కోరారు. కేంద్రంలో 24గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. అగర్వాల్ హాస్పిటల్ సాంకేతిక నిపుణులు రాజీవ్‌కుమార్, పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ దేశంలో 13 మిలియన్ల మంది అంధత్వం



బాధపడుతున్నారని, ఏటా 56 వేల నుండి 86వేల మంది మాత్రం నేత్రదానం చేస్తున్నారని, మార్పిడి అనంతరం వాటిలో 50శాతం సఫలం కావడం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కోల సైదులుముదిరాజ్, మిట్టపల్లి విజయ్‌భాస్కర్, బిఎంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో 6 లీటర్‌ల మద్యం పట్టివేత

*మోత్కూరు, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపాలిటీలోని దాచారం గ్రామ పరిధిలో వాహన తనిఖీలు చేయడం జరిగింది. వాహన తనిఖీలలో అనుమానస్పదంగా వస్తున్న ఆపి ఆరా తీయగా పొందన లేని సమాధానం చెప్పడంతో తనిఖీలు చేశారు. దీంతో వాహనదారుడి వద్ద 6 లీటర్‌ల మద్యం లభ్యమైంది. వెంటనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుడి పేరు నోముల శ్రీనివాస్‌గా తేలిందని స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీ.హెచ్.చంద్రశేఖర్ తెలియజేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసి 6 లీటర్‌ల మద్యాన్ని, వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో లైన్‌మెన్ మృతి

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 11 ప్రభాతవార్త*



విద్యుత్‌షాక్‌తో లైన్‌మెన్ మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ దోరేపల్లి నర్సింహులుగౌడ్ తెలిపి న వివరాల ప్రకార ం.. మండ లంలోని అవంతీ పురం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న కట్టా రామారావు(52) విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో మరమ్మతులు చేస్తుండగా అకస్మికంగా విద్యుత్‌షాక్‌కు గురైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ గ్రామీణ ఎఇ ధనావత్ కిషన్‌లాల్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని క్షతగ్రాతులను వైద్య చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో మిర్యాలగూడకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడులున్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అయన తెలిపారు.మృతుడి స్వస్థలం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామం. కట్టా రామారావు మృత దేహాన్ని స్వగ్రామం పెం చికల్‌దిన్నెకు తరలించి అంత్యక్రియలు నిర్వ హిం చారు. రా మారావు మ ృతదే హా న్ని సం దర్శించిన వారిలో డిఇ వెం కటేశ్వర్లు, ఎడిఇ కోడిరెక్క రవి కు మార్, లైన్‌మెన్‌లు రాజేశ్వర్‌రావు, దాస్,అశోక్‌లున్నారు.

# అనుమతి లేని ప్రచార పోస్టర్ల తొలగింపు

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలో భాగంగా అనుమతి తీసుకోకుండా గోడలకు అంటించిన ప్రచార పోస్టర్లను శనివారం ఎంపిడిఓ శేషయ్యసూరి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండంలో ఎన్నికల ప్రచారం పోస్టర్లను, స్టిక్కర్లను అనుమతులు తీసుకుని గోడలకు అంటించాలని లేని పక్షంలో వాటిని తొలగించటంతో పాటు ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోబడుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది శ్రీనివాస్, సంతోష్, ఓదెలు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చటంపై రైతులకు అవగాహన కల్పించాలి

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*



రైతులు వరిపంటలు కోసిన తరువాత కొయ్యలు తగులపెట్టడంతో కలిగే నష్టాలపైన వారికి వ్యవసాయ అధికారులు తగిన విధంగా అవగాహన కల్పించాలని పలువురు రైతులు వ్యవసాయ అధకారులను కోరుతున్నారు. వరికొయ్యలను కాల్చటంతో భూమిలోపలి పోరల్లో మార్పులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అదేవిదంగా కాల్చటం మూలంగా వచ్చే పోగతో కాలుష్యం దెబ్బతింటుందని వారు పేర్కొన్నారు. దీనిపైన అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

*రుదర్రంగి ప్రభతవార్త :*

రుదర్రంగి మండల కేందర్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు శనివారం దీపాలు వెలిగించి ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పాఠశాలలో పూలతో దీపం ఆకృతి చేసి దాని చుట్టూ దీపాలతో అలంకరించి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ చెడుపై మంచి గెలుపుకు సూచికగా దీపావళి జరుపుకోవడం జరుగుతుందన్నారు. వాతావరణ కాలుష్యం జరగకుండా విద్యార్థులు ఇంటివద్ద టపాసులు, బాణసంచా కాల్చకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు. వాతావరణ కాలుష్య నివారణ మన అందరి బాధ్యత అని అందరికి తెలియజేయాలన్నారు. ఈ కార్యకర్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే పిడి యాక్ట్





మొదటి పేజీ తరువాయి..

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 11, ప్రభాతవార్త :** గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు జరిపితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ వెల్లడించారు. జల్సాలకు అలవాటు పడి గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్‌కు చెందిన బట్ట రవీందర్ (35) సిరిసిల్ల పట్టణం బివైనగర్‌కు చెందిన అంకర్ ప్రణీత్ (23), ఈగ కృష్ణ (25), అంకర్ హశ్విత్ (22)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రణీత్, కృష్ణ, హశ్విత్‌లు గత కొన్ని రోజులుగా జల్సాలకు అలవాటు పడి గంజాయి తాగుతూ తమకు అవసరమైనపుడు ముగ్గురు కలిసి బట్ట రవీందర్ దగ్గర గంజాయి కొనుక్కుంటూ గంజాయి తాగేవారికి అధిక దరలకు అమ్మేవారని తెలిపారు. నాలుగు రోజుల క్రితం నిందితులు ప్రణీత్, కృష్ణ, హశ్విత్‌లు బట్ట రవీందర్ దగ్గరికి వెళ్లగా గంజాయి లేకపోవడంతో ఒక్కొక్కరు పది వేల రూపాయల చొప్పున ముగ్గురు కలిపి 30 వేల రూపాయలను ఇచ్చారు. రవీందర్ నాలుగు రోజుల తరువాత గంజాయి తీసుకొచ్చి సిరిసిల్లలో అప్పగిస్తానని చెప్పాడని తెలిపారు. ఎప్పటి లాగే శనివారం మద్యాహ్నం రెండు గంటల సమయంలో సిరిసిల్ల శివారులోని మానేరు వాగు ఒడ్డున మున్నూరు కాపు సంఘ భవనం దగ్గరకు హశ్విత్, ప్రణీత్‌లు ఉండగా అక్కడికి రవీందర్ 18 కిలోల గంజాయి ప్యాకేట్లతో వచ్చాడని తెలిపారు. రెండు కిలోల చొప్పు ఉండే 9 ప్యాకేట్లుగా చేసుకుని వచ్చి వారికి అమ్ముతుండగా పక్కా సమాచారం మేరకు సిరిసిల్ల టాస్క్‌ఫోర్స్, పట్టణ పోలీస్‌లు దాడి చేసి పట్టుకున్నారని ఎస్పీ వివరించారు. వారి నుంచి 18 కిలోల గంజాయి, రెండు ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పరారీలో ఉన్న వ్యక్తిని త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు. గంజాయి నిందితులను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సిఐ కట్ట రవీందర్, ఎస్ఐ రవీందర్ నాయుడు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్స్ అక్షర్, మహిపాల్, శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ పోలీస్‌లను ఎస్పీ అభినందించారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికను రూపొందించుకుని మండలాల్లో, గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు, రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఉదయ్ రెడ్డి, పట్టణ సిఐ ఉపేందర్, టాస్క్‌ఫోర్స్ సిఐ రవీందర్, ఎస్ఐ రవీందర్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో సోమవారం నుంచి కార్తీక మాసం ప్రారంభం

- 27న కార్తీక పౌర్ణమి



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం నుంచి కార్తీక మాసం వేడుకలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల పాటు జరుగనున్న వేడుకలకు ఆలయం ముస్తాబయ్యింది. సోమవారం నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాసం డిసెంబర్ 12 వరకు నెల రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారం ఆలయంలో శ్రీస్వామివారికి, అనుబంధ పరివార దేవతలకు అర్చనలు, ప్రత్యేక అభిషేకాలు, లింగార్చన నిర్వహిస్తారు. ఏకాదశి, పౌర్ణమి రోజులలో శ్రీ సత్యనారాయణ స్వామి మొదటి, రెండు పర్యాయాల వ్రతములు జరుపుతారు. 24వ తేదీ శుక్రవారం కార్తీక శుద్ధ ద్వాదశి సందర్భంగా ఆలయంలో శ్రీ కృష్ణ తులసి కల్యాణం నిర్వహిస్తారు. 25వ తేదీన శనివారం రోజున కార్తీక శుద్ధ చతుర్దశి సందర్భంగా శ్రీ అనంత పద్మ నాభస్వామి వారికి పంచోపనిషత్తుల ద్వారా మహాభిషేకం, ఉదయం 10గంటల నుంచి ప్రధాన పరివార శివాలయంలో స్వామివారికి అన్న పూజ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మహాపూజ అనంతరం పొన్నచెట్టు సేవ జరుపుతారు. 27వ తేదీ సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయం ముందు 7 గంటల 30 నిమిషాలకు జ్వాలాతోరణం కార్యక్రమాన్ని జరుపుతారు. రాత్రి ఆలయంలో నిషి పూజ అనంతరం శ్రీ స్వామి వారికి మహాపూజ గావిస్తారు. కార్తీక మాసం ప్రారంభం నుంచి ముగిసే వరకు ఆలయంలోని శ్రీ స్వామివారికి కల్యాణ మండపంలో ప్రతి రోజూ కార్తీక పురాణ ప్రవచనాలు నిర్వహిస్తారు.

# స్వేచ్ఛ, నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలి

- కేంద్ర ఎన్నికల జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గణేష్



**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో స్వేచ్ఛాయుత వాతావరణంలో కూడిన నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన జిల్లా పోలీస్ పరిశీలకులు, ఉత్తర ప్రదేశ్ అడిషనల్ డీజీపీ ఎ.సతీష్ గణేష్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ, పోలీస్ పరిశీలకులు జిల్లా ఎన్నికల అధికారి, సిపి, నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ఎన్నికల నియావళి ఉల్లంఘన జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత ఎన్నికల విధులను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ పర్సంటేజిని పెంచేలా చూసుకోవాలని, నేటి నుండి ఎన్నికల పనులు ముగిసే వరకు చేపట్టాల్సిన పనులు, అంశాలపై సమీక్షించుకోవాలని, అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాంకు ఖాతాల ద్వారా ఎక్కువ మొత్తం లేదా ఎక్కువ సార్లు జరిపిన లావాదేవీలపై దృష్టి సారించి, ప్రతిరోజు నివేదికలను అందజేయాలని ఆదేశించారు. వంద శాతం పోలింగ్ జరుగేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై వివరిస్తూ, జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్ల నమోదు కొరకు నియోజకవర్గం వారిగా ప్రత్యేక స్వీప్ కార్యక్రామలను నిర్వహించడం జరిగిందని, 23880 మంది దివ్యాంగులు, 19594 మంది వృద్ధుల కొరకు ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, హోమ్ ఓటింగ్‌లో భాగంగా బీఎల్‌ఓల ద్వారా ఫామ్ 12డిలను అందించడం జరిగిందని, ఇందుకు నియోజకవర్గం వారిగా నోడల్ అధికారులను కూడా నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఓటరుగా నమోదు చేసుకున్న ఓటర్లకు గుర్తింపు కార్డులను పోస్టు, బీఎల్‌ఓల ద్వారా ఓటరుకు చేర్చడం జరుగుతుందని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలలో 144 కేంద్రాలలో 289 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి 60 నుండి 70 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసుకొని ఆయా నియోజకవర్గాల ఆర్‌ఓలకు ఈవిఎం, వివిపాట్, సియులను అందించడం జరిగిందని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలలోని 1059217 ఓటర్ స్లిప్పులను కూడా సిద్ధం చేయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదేవిధంగా అనుమతుల జారీలో ఆలస్యం జరగకుండా చూడడంతో పాటు ఉల్లంఘనలపై కూడా త్వరితగతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిపి అభిషేక్ మహంతి మాట్లాడుతూ.. జిల్లాలో ఏర్పాటు చేసిన వివిధ బృందాల ద్వారా ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని, చెక్ పోస్టులలో ప్రతి వాహనాన్ని పరిశీలిస్తూ పట్టుబడిన వాటిని వెంటనే ఆర్‌ఓలకు అందించడం జరుగుతుందని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాధారణ పరిశీలకులు సిఆర్ ప్రసన్న, ఎంఆర్ రవికుమార్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, డిఆర్‌ఓ పవన్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు సెల్‌ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు

- కోరుట్ల నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు సెల్‌ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని కోరుట్ల నియోజకవర్గ సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల శాసన సభ నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నికలకు సంబంధించిన ఏమైనా ఫిర్యాదు చేయదలచినట్లయితే తన సెల్ నంబర్ 9392474779కు తెలియజేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు. జగిత్యాల మెడికల్ కాలేజి గెస్ట్ హౌస్ నందు బస చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో నేషనల్ ఎడ్యూకేషన్ డే

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** భారత తొలి విద్యా శాఖ మంత్రి డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో నేషనల్ ఎడ్యూకేషన్ డేను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజద్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి, విద్యా రంగానికి చేసిన గొప్ప సేవలకు గుర్తుగా ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. నేటి కాలంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులతా తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న గొప్ప గొప్ప ఆశలను నెరవేర్చేలా అందరూ కష్టపడి చదువుకొని తమ తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అందరూ భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేలా తగు సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. అనంతరం విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా డాక్టర్, లాయర్, ఇంజనీర్, కలెక్టర్, ఆర్మీ, సావిత్రి బాయి పూలే, ఫాతిమా షేక్ తదితర వేషాధారణలో వచ్చి అందరినీ అలరించారు. విద్యా దినోత్సవ గొప్పదనాన్ని వివరిస్తూ విద్యార్థుల మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, నసియా, రమ్యశ్రీ, స్రవంతి, సునీత, నవీన్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# అక్రమంగా మద్యం, గుడుంబా అమ్మినా, తయారు చేసిన కఠిన చర్యలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో గల మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ మండలాల్లో మద్యం, గుడుంబా, బెల్లం, పటిక అక్రమ రవాణా జరిపినట్లయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ రాధ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ ఇప్పటి వరకు అక్రమ మద్యం, గుడుంబా తయారీ, రవాణా, అమ్మినా కేసుల్లో 129 కేసులు నమోదు చేసి 25 మందిని ఆరెస్ట్ చేశామని 958 లీటర్ల గుడుంబా, 395 కిలోల బెల్లం, 02 ద్విచక్ర వాహనాలను, 183 లీటర్ల మద్యను స్వాధీనం చేసుకుని 67,940 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వివిధ మండలాల్లో తహసీల్దార్ల ఎదుట ఇప్పటి వరకు 29 మందిని బైండోవర్లు చేశామని తెలిపారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై ముజిబ్, సిబ్బంది ఆఫ్రోజ్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

